18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

శనివారం | 11 జనవరి 2025 | పేజీలు 9

## వైభవంగా శ్రీవారి స్వర్ణ రథం ఊరేగింపు





**తిరుమల, మేజర్‌న్యూస్:**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామి స్వర్ణ రథంపై కొలువై స్వర్ణ రథంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు, మహిళా ఉద్యోగులు గోవిందా... గోవిందా... నామస్మరణతో స్వర్ణ రథాన్ని నాలుగు మాడ వీధుల్లో ఆధ్యాత్మిక పారవశ్యంతో లాగారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యురాలు సుచిత్రా ఎల్లా, అడిషనల్ ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరిలు పాల్గొన్నారు.









## రోడ్లు అస్తవ్యస్తం..

# ప్రయాణం నరకం

### ప్రత్యామ్నాయ రోడ్లన్నీ అధ్వానం.. ప్రజలకు ప్రత్యక్ష నరకం



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:**

గత ఐదేళ్ల వైసిపి పాలనలో రోడ్లు అభివృద్ధికి నోచుకోక కనీస మరమ్మతులు కూడా చేయని దీనావస్థలో ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని చూశారు. ఆర్‌అండ్‌బీ రోడ్ల దుస్థితి చెప్పనలవి కాదు! ఆర్‌అండ్‌బీ, పంచాయితీ రాజ్ ఇలా ఏ శాఖ చూసినా ఏమున్నది గర్వకారణ మనేలా రోడ్లు దుస్థితి వర్ణనాతీతం. అడుగుకో గుంత.. ఆదమరిస్తే తంటా అన్న చందాగా వాహనదారుల ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లు బాగు పడతాయన్న ఆశలు చిగురించాయి. రోడ్లపై నరకం చూసిన వాహన దారులకు సంక్రాంతి లోపు రోడ్డు పనులు పూర్తి చేస్తామన్న చంద్రబాబు హామీతో ప్రయాణం సాఫీగా సాగుతుందనుకున్నారు. పండుగ వస్తున్నా చిట్టమూరు మండల పరిధిలో పాత రోడ్లపైనే ప్రయాణాన్ని కొనసాగించాల్సి రావడంతో ఆశగా ఎదురు చూసిన వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు.

**అధ్వానంగా బురద, పలు రోడ్ల దుస్థితి...** మండల పరిధిలోని కోగిలి క్రాస్ రోడ్ నుండి కుమ్మరి పాలెం వరకు బురదగాలి ప్రధాన రహదారి మరింత అధ్వానంగా తయారైంది. రోడ్డు పొడవునా గుంతలు దర్శనమిస్తున్నాయి. ఈ మార్గం గుండా ప్రయాణించే గ్రామాల ప్రజలు విలవిల్లాడుతున్నారు. రోడ్లు గుంతలు, గతుకులతో

మిగతా 2లో

## కోడి పంద్యాలు చట్టరీత్యా నేరం :కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

కోడి పందెములు నిర్వహించుట పాల్గొనుట చట్టరీత్యా నేరమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాల యంలోని కలెక్టర్ ఛాంబర్ నందు పశు సంవర్ధక శాఖ వారిచే కోడిపందాలు నిర్వహించుట, పాల్గొనుట చట్టరీత్యా నేరమనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోడిపందాలు నిర్వహణ, పాల్గొనుట చట్టరీత్యా నేరమని, ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 10ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ 1974, సెక్షన్ 34 జంతు హింస నివారణ చట్టం, 1960ల ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోబడునని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ పోస్టల్ ఆవిష్క రణలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. ప్రభాకర్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## 12న ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా పర్యటన

### పర్యటన ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈనెల జనవరి 12న తిరుపతి జిల్లాకు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు రానున్నారని పట్టణంలో ఎజి అండ్‌పి గ్యాస్ వారి కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో సీఎం కార్యక్రమాల సమన్వయ కర్త పెందుర్తి వెంకటేశ్వర్ రావు, జెసి శుభం బన్సల్, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య, సంబంధిత అధికారులతో కలిసి సిఎం పర్యటించే ప్రదేశాలను కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకు మునుపు కలెక్టరేట్ మినిసమావేశ మందిరంలో కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేస్తూ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, ఆర్డీవో తిరుపతి రామ్మోహన్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, జిల్లా సివిల్ సప్లై అధికారులు రాజు, ఎస్ ఈ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రికి ప్రసాద్ నాయుడు జన్మదిన శుభాకాంక్షలు

**డక్కిలి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి, తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్కు శుక్రవారం రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేవీకే ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో పలువురు వెంకటగిరికి చెందిన తెలుగు తమ్ముళ్లు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరంతా మంత్రి స్వగ్రామ మైన రేపల్లికి చేరుకొని ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. వీరిలో వెంకటగిరికి చెందిన టీడీపీ నాయకులు టీవీఆర్, పచ్చూరు పెంచలనరసయ్య నాయుడులు మంత్రికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## వెంకన్న సేవలో ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం తిరుమల వెంకటేశ్వర స్వామిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ. సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి. బొజ్జల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## సోక్రటీస్‌లో ముందస్తు సంక్రాంతి శోభ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవళంపేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ముందస్తు సంక్రాంతి శోభను సంతరించుకుంది. శుక్రవారం పాఠశాల ఆవరణంలో కరస్పాండెంట్ గుణశేఖర్, ఛైర్మన్ అనిత ఆధ్వర్యంలో భోగిమంటలు వేసి, ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## భక్తి శ్రద్ధల నడుమ వైకుంఠ ఏకాదశి వేడుకలు

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం,నింద్ర మండలం కూనమరాజుపాలెంలో వున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం, గీతామందిర ఆశ్రమంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉదయాన్నే ప్రభాతసేవ నిర్వహించి మహాలక్ష్మి అమ్మవారికి, లక్ష్మీ నారాయణ మూర్తులకు పంచామృతములతో అభిషేకం చేశారు. అనంతరం స్వామి అమ్మవార్లను పట్టు వస్త్రాలతో అలంకరించి విశేష పూజలు జరిపారు. వచ్చిన భక్తులు ఉత్తరద్వారం గుండా వెళ్ళి స్వామి వారిని దర్శించుకున్నారు.వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారిని ఉత్తరద్వారం గుండా దర్శించడం వలన మోక్షప్రాప్తి కలుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు రూపేష్ క్రిష్ణ ఆచార్యులు తెలిపారు. అనంతరం లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ లక్ష్మీ నారాయణ హోమం జరిపారు.పూర్ణాహుతి కార్యక్రమంలో గీతాశ్రమ పీఠాధిపతి శ్రీ పుండరీక వరదానందస్వామి పాల్గొన్నారు.మధ్యాహ్నం వచ్చిన అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరితో పాటు రెడ్డి వారి చక్రపాణి రెడ్డి, పలువురు నేతలు పాల్గొన్నారు.సాయంత్రం శ్రీ లక్ష్మీ నారాయణ ఊంజలసేవ ఏర్పాటు చేసి సత్యనారాయణ వ్రతం సామూహికంగా నిర్వహిం చారు. రాత్రి జాగరణలో భాగంగా ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథా గానం భక్తులను ఎంతగానో అలరించింది. ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త మునిరత్నం ఆచారి, ఆలయ కమిటీ పర్యవేక్షం చారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పరిసర గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రిమ్స్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**తిరుపతి (ప్రెస్‌క్లబ్), మేజర్‌న్యూస్:** స్థానిక బైరాగి పట్టెడ లోని కొండారెడ్డి"రాయలసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్స్పిరేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్"(రిమ్స్) కళాశాల నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు గురువారం మరియు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాలను కళాశాల సెక్రటరీ వై.ఆనంద రెడ్డి సాంప్రదాయ బద్ధంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఆకట్టుకున్నాయి. ఇందులో గంగిరెద్దుల విన్యాసాలు,రంగవల్లులు,భోగి మంటలు,అధ్యాపకులు, విద్యార్థుల సంప్రదాయ వస్త్ర ధారణ, గౌరమ్మ గొబ్బెమ్మలు,పొంగళ్ళు అలాగే వివిధ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా,ఉల్లాసంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల సెక్రటరీ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ యొక్క గొప్పతనాన్ని, విశిష్టతను కూలంకషంగా వివరించారు.అనంతరం ఆయన చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సంక్రాంతి సంబరాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ప్రకాష్ రెడ్డి, హెచ్ఓడిలు డాక్టర్ పి.నిరంజన్ రెడ్డి,మధుర అధ్యాపకులు రెడ్ ఎఫ్ఎం ప్రతినిధులు హేమంత్,శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.



## రోడ్లు అస్తవ్యస్తం.. ప్రయాణం నరకం

(మొదటిపేజీ తరువాయి)

దర్శనమిస్తూ, అస్తవ్యస్తంగా ఉంది.ఎక్కడ పడితే అక్కడ భారీ గుంతలు,బురదతో దర్శనమిస్తూ ప్రయాణికులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనం నడప లేని పరిస్థితి తయారైంది. వాహనదారులు ఒక గుంతను తప్పించబోయి మరో గుంతలో పడిపోయి ప్రమాదాల కు గురవుతున్నారు. తరచూ వాహనదారులు ప్రమాదాల బారిన పడి ఆసుపత్రులు పాలవడం, మృతి చెందిన సంఘటనలూ ఉన్నాయి. అడుగులోతు గుంతలు ఏర్పడినా పట్టించుకునేవారు కరువయ్యారు. మండలంలోని బురదగాలి కుమ్మరిపాలెంతో పాటు కోగిలి, మల్లాం, అరవపాలెం, వేముగుంటపాలెం, మెట్టు నుండి గునపాటిపాలెం, గుణపాడు నుండి కురుగొండ, కొండాపురం నుండి ఈశ్వరవాక, తాడిమడు క్రాస్ రోడ్డు నుండి ఆరూరు, ఆలేటిపాడు నుండి చిట్టమూరు,కొత్తగుంట కూడలి నుండి మండల కార్యాలయాల మీదుగా చిట్టమూరు వరకు ప్రధాన రోడ్లన్నీ గుంతలమయంగా తయారై అధ్వానంగా తయారవడంతో ప్రజలు ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టకపోవడంతో చీకట్లో వాహనం నడపడం చాలా కష్టంగా మారిందని, ఎదురుగా వచ్చే వాహనం లైట్ల వెలుతురుకు గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని జనం పాలకులపై దుమ్మెత్తి



పోస్తున్నారు. ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు చిన్నచిన్న గుంతలు కాస్తా పెద్ద పెద్ద గోతులయ్యాయి. తారురోడ్లు కాస్తా బురదరోడ్లుగా మారాయని సంబంధిత శాఖలు నిర్లిప్తంగా వ్యవహరించటంతో పరిస్థితి ప్రస్తుతం మరింత దారుణంగా దాపురించిందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం,పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి ప్రధాన రహదారులనైనా బాగుచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

**వాకాడు, మేజర్‌న్యూస్:**

తిరుపతి జిల్లా వాకాడు గ్రామ పంచాయతీ లోని 12 మంది పారిశుద్ధ్య కార్మికులకు వాకాడు గ్రామ మహిళా పోలీస్ శ్రీపతి సుమలత దాతృత్వంతో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో దివంగత శ్రీపతి మస్తానయ్య పదవ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థంగా శ్రీపతి సుమలత ఎంపీడీవో అన్నపూర్ణ రావు చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. పండగల సమయంలో పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు అందజేసినందుకు సుమలతను ఎంపీడీవో అన్నపూర్ణ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకాడు గ్రామ సర్పంచ్ బండి వెంకటరత్నమ్మ, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శవరాజకీయాలు మానుకో జగన్

### దేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అమర్నాథ్ నాయుడు

**యాదమరి, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి శవరాజకీయాలు మానుకోవాలని లేకపోతే ప్రజలు ఇంకా ఛీ కొడతారని చిత్తూరు జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి వల్లేరు అమరనాథ నాయుడు హెచ్చరించారు. శుక్రవారం అయిన విలేక రులతో మాట్లాడుతూ తిరుపతిలో జరిగిన సంఘటనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు చొప్పున గాయపడిన వారికి 5లక్షలు చొప్పున పాక్షికంగా గాయపడిన వారికి 2లక్షలు చొప్పున అందించి ఆదుకున్నారని సంఘటనకు బాధ్యులైన అధికారులను తక్షణమే బదిలీ చేసారని అన్నారు. గతంలో మీరు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఇదే రుయా ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక 13మంది చనిపోతే ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టీ అరెస్టు చేసిన నీకు ఈ ఘటనపై మాట్లాడే అర్హత లేదన్నారు. అన్నమయ్య ప్రాజెక్ట్ దుర్ఘటనలో 45 కచ్చులూరు బోటు ప్రమాదంలో 55 మంది ఎల్జి పాలి మర్స్‌లో విషవాయువు వెలువడి 15 మంది జంగారెడ్డి గూడెంలో కల్తీ మద్యం తాగి 27 మంది మృతి చెందిన వారి కుటుంబాలకు ఏం చేసావు వాళ్ళ కుటుంబాల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఇకనైనా ఇలాంటి శవ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మొరార్జీ ప్రధాన కార్యదర్శి వెంకటేషులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలి

### మండల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మారిపోతున్న ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథరెడ్డి సూచించారు. పెద్దపంజాణి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారి అధికారులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ, ఆర్ డబ్ల్యుఎస్, ఉపాధి హామీ, ఉద్యాన, గృహ నిర్మాణ, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్యఆరోగ్య , పశు వైద్య, విద్యాశాఖ అధికారుల ద్వారా వివరాలనుఆయన క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న భవనాలు, నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రణాళికలు, రెవిన్యూ సదస్సుల్లో అందిన అర్జీల ఆన్లైన్ అంశం, ప్రభుత్వ సబ్సిడీ పథకాలు, లబ్దిదారులకు గుర్తింపు, పెండింగ్ పనులు మరియు బిల్లులు అదేవిధంగా సకాలంలో రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ తదితర అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. అర్హులైన లబ్దిదారులకు భవిష్యత్తులో ప్రతి పథకం పారదర్శకంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రధానంగా ప్రజాప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకొని మండల అభివృద్ధికి దోహద పడాలని ఈ అధికారులకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో ఎంపీడీవో బాలాజీ, ఇంచార్జ్ తహసిల్దార్ ఇస్సనాధన్, ఎంపీపీ రెడ్డప్ప, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## సూర్య క్యాలెండరు ఆవిష్కరణ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** అక్షర సత్యాలతో,నిత్య నూతన విశ్లేషణాత్మక,పరిశోదాన్మక,సమగ్ర కథనాలను,పాఠకాలోకానికి వేకువ జామునే అందిస్తూ,పత్రిక పోటీ రంగంలో దూసుకు పోతు, ఆశేష ప్రజాదరణ పొంది,పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొంది దినదినాభి వృద్ధి చెందిన నేటి దినపత్రిక సూర్య 2025వ క్యాలెండరు తెలుగుదేశం పార్టీ మండల అధ్య క్షులు సంచి కృష్ణయ్య కొత్తూరులోని తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, టీడీపీ నాయకులు సిద్దులయ్య నాయుడు, మధు మోహన్ నాయుడు పాల్గొన్నారు.



## పొణకా దంపతులకు సంక్రాంతి శుభాకాంక్షలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పర్వదినం సందర్భంగా పొణకా శివకుమార్ రెడ్డి, దేవసేనమ్మ దంపతులకు ప్రగతిసేవాసంస్థ శుభా కాంక్షలు తెలియచేసింది. శుక్రవారం ఉదయం పొణక దంపతులను కలసిన సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ గూడూరు మున్సిపల్ చైర్మన్‌గా పొణకా దేవసేనమ్మ ఎనలేని సేవలు చేసి ఆ పదవికి వన్నెతెచ్చారని పేర్కొన్నారు. అలాగే పారిశ్రామికవేత్తగా గూడూరుకు తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన పొణకాశివకుమార్ రెడ్డి సేవలను కొనియాడారు. ఐదు వసంతాలు పూర్తి చేసుకోబోతున్న ప్రగతి సేవా సంస్థకు పొణక దంపతులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి శోభ

**గూడూరు, మేజర్‌న్యూస్:** ముక్కోటి ఏకాదశి సందరంగా ఆలయాలు ప్రత్యేక శోభ సంతరించుకున్నాయి. పట్టణంలో వెలసి ఉన్న చెన్నకేశస్వామి, వెంకటేశ్వరస్వామి, ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేకంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు ఆలయ కార్యనిర్వహణాధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.



## ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం కలవకొండ, తమ్మినపట్నం గ్రామంలో ఉన్న వైష్ణవ ఆలయాల్లో ఉత్తర ద్వారదర్శన ఏర్పాట్లు చేశారు. కలవకొండ గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం, తమ్మినపట్నంలోని కోదండరామస్వామి దేవస్థానాలలో వైకుంఠఏకాదశిని పురస్కరించుకొని వైకుంఠ (ఉత్తర) ద్వార దర్శనానికి ఆలయ అధికారులు ఏర్పటు చేసారు. తమ్మినపట్నంలో జరిగిన కార్యక్రమంలో దేవస్థానం ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సతీష్ యాదవ్ పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గరుడ వాహనదారుడైన స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం స్వామి వారికి గరుడ వాహన సేవ నిర్వహించారు. అలాగే కలవకొండ గ్రామంలో వెలసి ఉన్న లక్ష్మీ నరసింహునికి ప్రత్యే పూజలు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.



## పురపాలక కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘంలో కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎపి పురపాలకసంఘం కార్మికులు, ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం కార్మికుల ఆందోళనలో సంఘం నాయకులు మాట్లాడుతూ మరణించిన వారి స్థానంలో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు జిఓ ఎంఎస్ నెంబర్ 36ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదవీవిరమణ చేసిన కార్మికులకు బెనిఫిట్స్ కల్పించాలని, పనిముట్లు, రక్షణ పరికరాలు, వాహనాల మరమ్మతులు, సిబ్బంది సంఖ్య పెంచాలని కారారు. ఆందోళన అనంతరం పురపాలక సంఘ కమిషన్‌కు వినతి పత్రం అందచేశారు.



## ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం, కూనమరాజుపాళెంలో వున్న మహాలక్ష్మి అమ్మ వారి దేవస్థానం, గీతామందిర ఆశ్రమంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపుకు జనం విశేషంగా వచ్చారు.ప్రముఖ అన్నా గౌరీ హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపులో పాల్గొన్న రోగులకు వైద్యులు అన్ని రకాల పరిక్షలు నిర్వహించి వ్యాధులకు అనుగునంగా తగు సూచనలు సలహాలు ఇచ్చి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అన్ని విభాగాల ప్రముఖ డాక్టర్లు నేతాజీ,సరళ, ప్రియాంక, రాజేంద్ర బాబు, రూప, హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, డీన్-అనురాధ, ఆర్‌యమ్ఓ రవి రాజు, మార్కెటింగ్ మేనేజర్-అనిత పాల్గొన్నారు. మహాలక్ష్మి ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించి వచ్చిన రోగులకు సేవలందించారు.



## ఆదిశంకర పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గోగినేని పురం లో ఉన్న ఆదిశంకర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకలలో గూడూరు మండల విద్యాశాఖ అధికారి కాంచన పాల్గొన్నారు. కాంచన మాట్లాడుతూ "భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ఈ పండుగలలో ముఖ్యమైనది సంక్రాంతి అన్నారు. చక్కటి వాతావరణంలో విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి ఈ విధంగా పాఠశాలల్లో పండుగ జరుపుకోవడం చాలా ఆనందదాయకం అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపావతి మాట్లాడుతూ "విద్యార్థులకు చదువు మాత్రమే కాకుండా ఓవర్ ఆల్ డెవలప్మెంట్ ఆఫ్ స్టూడెంట్ అనే నినాదంతో పాఠశాలలో అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భోగి మంటలలో వచ్చే వెలుగు వలె మనందరి జీవితాలలో వెలుగులు నిండాలని, ఈ సంక్రాంతి పెద్ద పండుగ మనందరి జీవితాలలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు భోగి పళ్ళతో ఆశీర్వాదం చేసి భోగిమంట వేసి చలువ పందిళ్లలో దోసెలు పోసి పల్లెటూరు వాతావరణం పాఠశాలలో ఏర్పాటు చేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వెల్ఫేర్ ఉద్యోగిని సాంఘిక సంక్షేమశాఖకు సరెండర్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలో నాలుగో గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ ఉద్యోగి ఎన్.విజయలక్ష్మిని సహాయ సాంఘిక సంక్షేమ అధికారి, శ్రీకాళహస్తికి, డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారికి, జిఎస్, డబల్యూ యస్ అధికారులకు సరెండర్ చేసిన రేణిగుంట ఎంపీడీవో విష్ణు చిరంజీవి. అనంతరం ఆ ఉద్యోగపై విశాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు కోరారు. సూర్య దినపత్రికలో వచ్చిన "విధులకు హాజరు కావడంలో అంతా నా ఇష్టం కథనం ప్రచురితమైనది ఇదివరకే విదితమే." ఇందుకు సంబంధించి మండల అధికారులు నోటీసులు అందించినప్పటికీ విధుల్లో ఉద్యోగి సరైన పనితీరు కనపరుచలేదని, పరిపాలన పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారు. దురదృష్టవశాత్తు, ఆమె వైఖరిమారలేదు. ఆమెపై ప్రతికూల వార్తల క్లిప్పింగ్‌లు కూడా తరచూ వస్తున్నాయని. కనుక ఉన్నతాధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారు లకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా రేణిగుంట ఎంపీడీవో విష్ణు చిరంజీవి వివరణ త్వరగా వెల్ఫేర్ ఉద్యోగిని ఉన్నతాధికారులకు సరెండర్ చేయడం నిజమేనని గతంలో వచ్చిన ఆరోపణకు సంబంధించి పలు సచి వాలయంలో బదిలీ చేసినప్పటికీ ఆయా గ్రామ సచివాలయం ప్రాంతాల్లో తన విధుల్లో పేలవ మైన పనితీరును కనబరిచన కారణంగా ఉన్నతాధికారులకు సరెండర్ చేశామని తెలిపారు. అందుకు సంబంధించి పలు పత్రాలు జత చేసి ఉన్నతాధికారులకు సమర్పించమని తెలిపారు.


MANDAL PRAJA PARISHAD :: RENIGUNTA

From
Sri D.Vishnu Chiranjeevi, M.Sc., M.B.A.,
Mandal Parishad Development Officer,
Mandal Praja Parishad,
Renigunta.

To
The District Social welfare and Epowerment Officer,
Tirupati District.

Roc.No.B/11/2025, Date:09.01.2025

Sir,

Sub:- VSWS – Mandal Praja Parishad, Renigunta – Smt. N. Vijayalakshmi, WEA, Renigunta Secretariat – Surrendering to parent department – Regarding.

Ref:-
1. News article published on 20.12.2024 on Surya News Paper.
2. Letter Roc.No.B/004/2024, Dated:20.12.2024 of District incharge officer, GSWS,
3. This office notice Roc. No. B/VSWS/2024, Date: 11.11.2024.
3. This office notice Roc. No. B/VSWS/2024, Date: 12.11.2024.
4. GSWS online attendance dashboard report, Date:30.11.2024.
5. Renigunta-4 Village Secretariat Attendance Register.
6. This office Proceedings Roc.No.B/180/2024, Date:03.12.2024.
7. This office Proceedings Roc.No.B/180/2024, Date:24.12.2024.
8. This office Proceedings Roc.No.B/05/2024, Date:08.01.2024.

*****

As per the references cited above, I am writing to surrender Smt. N. Vijayalakshmi Welfare Education Assistant (WEA), Renigunta-4 Village Secretariat, Renigunta Mandal to h parent department, i.e., the Social Welfare Department.

Despite several notices and deputations, Smt. N. Vijayalakshmi has shown po performance in her duties and dereliction towards administration. Unfortunately, her attitude h not changed, and negative news clippings have also been received about her.

In light of the above circumstances, I am left with no option but to surrender her to th parent department for necessary action.

Please find attached the relevant documents, including her service records and copies the notices issued to her.

Yours faithfully,

Encl: References cited

Mandal Parishad Development Officer,
Mandal Praja Parishad

## సముద్రంలో గల్లంతైన ఇద్దరు విద్యార్థులలో ఒకరి మృత దేహం లభ్యం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని తూపిలిపాలెం సముద్రతీరంలో గురువారం గల్లంతయిన ఇద్దరు విద్యార్థులలో ఒకరైన మామిడి లోకేష్ మృతి దేహం లభ్యమైంది. 6 మంది స్నేహితులు సముద్ర విహారానికి విచ్చేసి సముద్రంలో సరదాగా మునుగుతూ ఉండగా ప్రమాదవశాత్తు ఇద్దరు గల్లంతైన విషయం తెలిసిందే. వారిలో వాడపాలెం గ్రామానికి చెందిన లోకేష్ తూపులిపాలెం సముద్రతీరంలో ఒడ్డుకు చేరినట్లు గ్రామస్తులు సమాచారం ఇచ్చారు.





## సంక్రాంతికి మూడు ముచ్చటైన కార్యక్రమాలతో మీ జీ తెలుగు




**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగు పండుగలు, ప్రత్యేక సందర్భాలను వినోదభరిత కార్యక్రమాలతో మరింత ప్రత్యేకంగా మార్చే జీ తెలుగు ఈ సంక్రాంతికి మూడు ముచ్చటైన కార్యక్రమాలతో వినోదం పంచేందుకు సిద్ధమైంది. నూతన సంవత్సరాన్ని ప్రత్యేక కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించిన జీ తెలుగు తాజాగా కాకినాడలో విక్టరీవెంకటేష్ అతిథిగా సంక్రాంతి సంబరాలను 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' ఈవెంట్తో వైభవంగా నిర్వహించింది. అభిమానుల కోలాహలంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని జనవరి 11, శనివారం సాయంత్రం 6గంటలకు, పాన్ ఇండియా బిగ్గెస్ట్ బ్లాక్బస్టర్ కల్కి2898 ఏడీ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమి యర్గా జనవరి 12 ఆదివారం సాయంత్రం 5:30గంటలకు, సంక్రాంతి సంబరాలు ఫైర్ విఎస్ వైల్డ్ ఫైర్ ప్రత్యేక కార్యక్రమం జనవరి 13, సోమవారం మధ్యాహ్నం 12గంటలకు ప్రసారం చేయనుంది మీ జీ తెలుగు! కాకినాడ వేదికగా జరిగిన 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' కార్యక్రమంలో జీ తెలుగు తారలతో పాటు 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా నుంచి విక్టరీ వెంకటేష్, దర్శకుడు అనిల్‌రావిపూడి, హీరోయిన్లు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి, సీనియర్ నటులు రాజేంద్ర ప్రసాద్, గౌతమి, శ్రీలక్ష్మి, శివపార్వతి, కమెడియన్ శ్రీనివాస్ రెడ్డి, నిర్మాత శిరీష్ పాల్గొని అభిమానులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. యాంకర్ రవి, అషరెడ్డి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన అద్భుతమైన ప్రదర్శనలు, సరదా సంభాషణలతో సందడిగా సాగింది. జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూడండి.

## అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి



**గూడూరు, మేజర్‌న్యూస్:** వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 11న అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుందని తిరుపతి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బెల్లంకొండ రాజేంద్ర తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. 11న జరిగే కార్యక్రమానికి వడ్డెరలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## ప్రైవేట్ బస్సులు అధిక చార్జీ వసూలు చేసే బస్సులపై చట్టపరమైన చర్యలు



తిరుపతి బ్యూరో,మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగకు స్వస్థలాలకు వచ్చే ప్రయాణికుల నుంచి అధిక చార్జీ వసూలు చేసినా, ప్రయాణ సమయంలో ప్రయాణికులకు అసౌకర్యం కలిగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖాధికారి కొర్రపాటి మురళీ మోహన్ హెచ్చరించారు. వాహనాలకు సరి అయిన రికార్డులు లేకపో యినా నిబంధనలకు విరుద్ధంగా బస్సులు తిరుగుతున్నా జప్తు చేస్తామని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తిరుపతి జిల్లాలోని ఐదు కార్యాలయ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలతో ఈ తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ తనిఖీలు 10 రోజులు పాటు కొనసాగుతాయని తెలియజేశారు. వాణిజ్యపరమైన వస్తువులని బస్సులలో తరలించకూడదని ప్రాణుకుల్ని సురక్షితంగా గమ్యాలకి చేర్చాలని తెలియజేశారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సుల డ్రైవర్లు మద్యం సేవించి వాహనాల్ని నడపరాదని , తనిఖీలలో పట్టుబడిన ఎడల తీవ్రమైన చర్యలు తీసుకొని న్యాయస్థానంలో ప్రాసిక్యూషన్ చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## తిరుమలలో మరోమారు రెచ్చిపోయిన పుష్పాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కారులో అక్రమంగా తరలిస్తున్న ఎర్ర చందనం పట్టివేతను పట్టివేశారు. పాపవినాశనం అటవీ ప్రాంతం నుంచి భారీ స్థాయిలో ఎర్ర బంగారాన్ని తరలిస్తున్న స్మగ్లర్లు ఏడెచ్చగ అక్రమ రవాణా చేపట్టారు. ముందస్తు సమాచారంతో టాస్క్ ఫోర్స్ సిబ్బంది పార్వేట మండపం వద్ద మాటు వేసి కారును ఆపి తనిఖీలు చేపట్టారు. వాహనం నుంచి అటవీ ప్రాంతంలోకి స్మగ్లర్లు పరుగులు తీశారు. వాహనాన్ని ఎర్ర చందనంతో పాటు స్థానిక తిరుమల అటవీ కార్యాలయానికి తరలించారు.







## కాణిపాకంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఏపీ దేవాదాయశాఖ కమిషనర్

**ఐరాల మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనర్ ఎస్ సత్యనారాణ శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం ప్రధాన ఆలయంలో స్వామి వారి సందర్శనార్థం కోసం వివి ద సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనర్ స్వయంగా ఆలయంలో భక్తులు సౌకర్యాలు ఎలా ఉన్నాయని, స్వామివారి దర్శనం ఏర్పాట్లు ను అడిగి తెలుసుకున్నారు. తర్వాత అన్నదానం నందు భక్తులతో కలిసి భోజనం చేసి భక్తులను భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు, తర్వాత మాస్టర్ ప్లాన్, నూతన అన్నదాన భవనం, వినాయక సదన్ 3,4, అంతస్తుల భవనాన్ని నిర్మాణ పనులను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఏ.సి చిట్టెమ్మ, తిరుపతి జిల్లా ఎ.సి రామకృష్ణారెడ్డి, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, ఇంజనీరింగ్ ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.





## వేంకటేశ్వర స్వామికి అభిషేకాలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో అభయ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు. అలంకారాలు నిర్వహించారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. వెంకటేశ్వర స్వామికి అభిషేకాలు. అలంకరణలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## కనులు పండువగా స్వామి అమ్మవార్లు గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి శేష యాలివాహన సేవను కనులు పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్. ఆలయ అధికారులు. సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు.



## మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి

**- ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెద్దపంజాణి మండల కేంద్రంలో జరిగిన పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ముందుగా బసవరాజుకండ్రిగ గ్రామంలో ఏర్పాటు చేసిన గోకులం షెడ్ ను ఆయన ప్రారంభించారు.గోకులం షెడ్ల నిర్మాణంలో పెద్దపంజాణి మండలం జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలవడంపై ఆయన అధికారులను, రైతులను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఓ రైతును ఆయన సన్మానించారు. పెద్దపంజాణి మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద జరిగిన మెగా రుణమేళాలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచే పనిచేస్తుందన్నారు. ఎన్నికలలో మహిళలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అంచెలంచెలుగా నెరవేరుస్తుందన్నారు. తదనంతరం మండలంలోని 1053 మందికి గాను 17.కోట్ల 94 లక్షలు రూపాయల చెక్కును ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ రెడ్డెప్ప, టిడిపి నాయకులు ఆనంద్,చలపతి, మురహరి రెడ్డి, సుధాకర్ రెడ్డి, రోజా రెడ్డి ,నాగిరెడ్డి, శ్రీరాములు, రామకృష్ణ, భాను ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 13న పిజీఆర్ఎస్ రద్దు

**- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ఈ నెల 13 వ తేదీ భోగి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో సోమవారం జరుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.

### నేడు రాష్ట్ర స్థాయి వేడుకగా వడ్డే ఓబన్న జయంతి

**- జిల్లా సచివాలయంలో అధికారిక కార్యక్రమం**

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 11న వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర స్థాయి వేడుకగా నిర్వహించాలని ఆదేశించిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి వేడుకగా శ్రీ వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన మేరకు జనవరి 11 న ఉ.10 గం. లకు జిల్లా సచివాలయం లోని పాత గ్రీవిన్స్ హాల్ నందు అధికారిక కార్యక్రమాలను నిర్వహించి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించడం జరుగుతుందని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పలువురు ప్రముఖులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా వీఐపీలు, రాజకీయ నాయకులు. ప్రజాప్రతి నిధులు శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకు న్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ గౌడ్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీ శ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీకాళహస్తీ శ్వర స్వామి దేవస్థానంకు నందమూరి రామకృష్ణ శ్రీకాళ హస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకు విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞానప్రసూ నాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు నవ యుగ సంస్థ అధినేత చింత విశ్వేశ్వరరావు కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.







## కాణిపాకం గణనాధుని సేవలో పలువురు ప్రముఖులు

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనర్,ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్.సత్యనారాయణ, అనంతపురం జిల్లా సింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి, కర్నూలు జిల్లా పత్తికొండ శాసనసభ్యులు కె.ఈ శ్యాం కుమార్,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప లోకయుక్త రజని,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అడిషనల్ డి జి పి. హరీష్ కుమార్ గుప్తా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సబ్బారెడ్డి శెట్టి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం శాఖా కమిషనర్ చావలి సునీల్ కుమార్, లు వంటి పలువురు ప్రముఖులు వేరు వేరుగా కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఈవో పెంచల కిషోర్, ఆలయ ఎఈఓ రవీంద్రబాబు, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితుల చే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఈవో కె.పెంచల కిషోర్, ఆలయ ఎఈఓ రవీంద్రబాబులు చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు,అందజేశారు.ఈ కార్యక్రమంలో ,పూతలపట్టు సి ఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఆలయ మాజీ చైర్మన్ మణినాయుడు, కుమాసర్ ఆలయ సూపర్ డెంట్ ,వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఐరాల మండల తహాశీల్దార్ మహేష్ కుమార్, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాణిపాకంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**ఐరాల మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి అనుబంధ దేవాలయ మైనా శ్రీదేవి భూదేవి సమేత వరదరాజ స్వామి వారి ఆలయం నందు శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం ఉత్సవమూర్తులను ఉత్తర ద్వార దర్శనం, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, ప్రతి ఏడాది ప్రధాన దేవాలయం నుండి వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం అనువాయితిగా మారింది.అందులో భాగంగా శుక్రవారం ఉదయం దేవస్థానం ఈ.వో కె.పెంచల కిషోర్ వరదరాజస్వామి ఉత్సవం మూర్తులకు వైభవంగా గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.





## బోయకొండలో వైభవంగా ముక్కోటి ఏకాదశి

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం లోకసు భిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సంప్రదాయ పద్దతిలో నిర్వహించారు.ముక్కోటి ఏకాదశి కారణంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేదపండితుల వేదమంత్రాలతో అమ్మవారికి ప్రత్యేకలంకరణ చేసి,విశిష్టాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కార్మనిర్వాహణాధికారి, ఉపకమిషనర్ జే.ఏకాంబరం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అమ్మవారి ఆశిస్సుల కోసం వచ్చే భక్తులకు ప్రతి శుక్రవారం అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తుంది. ప్రతి వారము అమ్మవారి చే కోర్కెలు తీర్చబడిన భక్తులు దేవస్థానం ఆద్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నారని, ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు, విరాళాళ్ళు ఇవ్వాలనేవారు పరిపాలనా భవణంలో సంప్రదించవచ్చునని, ఇచ్చిన విరాలాళ్ళు కు తగిన రసీదును పొందాలని ఈ.ఓ ఏకాంబరం తెలియజేశారు.

## తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకన్న ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం..పోటెత్తిన భక్త జనం

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** ప్రతి సంవత్సరం చేస్తున్న విధంగానే తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం వద్ద జరిగే వైకుంఠ ఏకాదశి వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. తిరుమల తరహాలో ఆగమ శాస్త్రం ప్రకారం వైకుంఠ ద్వారానికి పూజలు చేసి ప్రారంభించారు. అంతకుముందు స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, అర్చన వంటి దైనందిన పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం భక్తులను వైకుంఠ ద్వార ప్రవేశానికి అనుమతించారు. తెల్లవారు జామున 2 గంటల నుంచే తుమ్మలగుంట ఆలయం వద్దకు భక్తులు చేరుకోవడం, గంట గంటకు భక్తుల తాకిడి పెరుగుతుండటంతో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు ఆయన కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు దగ్గరుండి క్యూలైన్లను పర్యవేక్షించారు. సామాన్య భక్తులకు సులభంగా దర్శనం కలిగించేలా చర్యలు తీసుకున్నారు. క్యూలైన్లలోకి వచ్చిన భక్తులకు కేవలం అర్ధగంటలో స్వామి దర్శనం కలిగించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నప్పటికీ క్యూలైన్లలో నిలబడే అవకాశం లేకుండా చేసి దర్శనం కల్పించడంతో భక్తులు అందరూ సంతృప్తి వ్యక్తం చేశారు.



## భూ రీ సర్వేలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

### - కత్తితో దాడి ఒకరి పరిస్థితి విషమం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏటువాకిలి పంచాయతీ ప్రసన్నయ్యగారి పల్లి గ్రామంలో మండల రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో భూ రీ సర్వే శుక్రవారం రోజున గ్రామంలోని చారాల శ్రీనివాసు లు స్వాధీనంలోనీ 199-2 సర్వే గ్రూపులో ఉన్న భూమి బావి పొరంబోకు భూమి అని గ్రామానికి చెందిన మోపురి సుబ్రహ్మణ్యం రాజేంద్ర ఆనంద్ చంద్రశేఖర్ రాజు తహశీల్దార్ రాముకు తెలియజేయడంతో తాసిల్దార్ రాము, రికార్డులు పరిశీలించి పై భూమి బావి పరంబోకు అని నిర్ధారించి వెళ్లిపోవడం జరిగింది. తహశీల్దార్ రాము వెళ్లిన వెంటనే పొలం వద్దనే ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది ఈ ఘర్షణలో చారాల శ్రీనివాసులు శివ జగదీష్ గంగాధర్ ఈ వర్గం వారు ఫిర్యాదు చేసిన మోపురి సుబ్రహ్మణ్యం ను రాజేంద్ర ఆనంద్ చంద్రశేఖర్ రాజుపై దాడి చేసి తీవ్ర గాయాలు పాలు చేయడంతోపాటు సుబ్రహ్మణ్యంను చారాల శ్రీనివాసులు కత్తితో పొట్ట పైన పడటంతో అక్కడికక్కడే పడిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న గ్రామస్తులు బంధువులు ఆయనను పుంగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించుగా పరిస్థితి విషమించడంతో డాక్టర్ల సలహా మేరకు కర్ణాటక రాష్ట్రం కోలార్ మెడికల్ కాలేజీకు ఆయనని తరలించడం జరిగింది. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి నలుగురిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టడం జరిగింది విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని సీఐ శ్రీనివాసులు తెలిపారు.

## అభివృద్ధికి పరుగులెడుతున్న గ్రామాలు

### - సీసీ రోడ్లు , మినీ గోకులాలు ప్రారంభించిన ఎమ్మెల్యే భాను

**నగరి, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గం నింద్ర, విజయపురం మండలాల్లో సిమెంట్ రోడ్లు, మినీ గోకులాల ప్రారంభోత్సవం లో పాల్గొన్న నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పరుగులు పెడుతోందని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. నగరి నియోజకవర్గంలోని నింద్ర, విజయపురం మండలాల్లో ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పర్యటించి మినీ గోకులాలు, సీసీ రోడ్ల ప్రారంభోత్సవం నిర్వహించారు. నింద్ర మండలంలోని ఆరూరు వడ్డి ఇండ్లకు రూ.12.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నింద్ర మండలం కైపాకం నందు రు. 2.50 లక్షలతో నిర్మించనున్న బస్ షెల్టర్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. నింద్ర మండలంలోని కైపాకం దళిత వాడకు రూ.18.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నింద్ర మండలంలోని అతిమాంబాకం గ్రామానికి రూ.6.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నింద్ర మండలంలోని అతిమాంబాకం గ్రామం లో రూ.1.80 లక్షల తో నిర్మించిన మినీ గోకులం షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. నింద్ర మండలంలోని నెట్టేరి దళిత వాడలో రూ.2.30 లక్షల తో నిర్మించిన మినీ గోకులం షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. విజయపురం మండలంలోని ఓర్రూరులో రూ.1.80 లక్షల తో నిర్మించిన మినీ గోకులం షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అధ్వానంగా మారిన గ్రామీణ రోడ్లను బాగు చేసే చర్యలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపడుతుందన్నారు. అలాగే ప్రతి పాడి రైతుకు రూ.2.30 లక్షలు వెచ్చించి పశువులు సురక్షితంగా సేద తీరడానికి మినీ గోకులం షెడ్డు లను నిర్మిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే మినీ గోకులం, సీసీ రోడ్డు నిర్మాణం పనులు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు.





## రిజిస్ట్రేషన్ శాఖలో ప్రభుత్వ నిర్దేశ లక్ష్యాల సాధనకు కృషి

### - రిజిస్ట్రేషన్‌లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు

### - జిల్లా నూతన రిజిస్ట్రార్ వెంకట రమణమూర్తి



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి ప్రభుత్వ నిర్దేశ లక్ష్యాలను అధిగమించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అలాగే చిత్తూరు జిల్లా నందు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగే రిజిస్ట్రేషన్‌లపై భూముల అమ్మకదారులకు, కొనుగోలుదారులకు అవగాహన కార్యక్రమాలకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చిత్తూరు జిల్లా నూతన రిజిస్ట్రార్ వెంకటరమణ మూర్తి పేర్కొన్నారు. ప్రభుత్వం చిత్తూరు జిల్లా రిజిస్టర్‌గా గ్రూప్ వన్ స్థాయి అధికారి అయిన వెంకటరమణ మూర్తిని నియమించడం జరిగింది. వెంకటరమణ మూర్తి విజయనగరం జిల్లా గుర్ల మండలానికి చెందినవారు ఆయన 2023 గ్రూప్ నందు ఎంపికై మొదటి సారిగా వైద్య ఆరోగ్య శాఖలో కార్యదర్శిగా విధులు నిర్వహించారు. ఆ నేపథ్యంలో గత ఏడాది ఆయన విజయనగరం జిల్లా రిజిస్టార్ గా ఏడాది కాలం పాటు శిక్షణ పొందారు. అనంతరం ఆయన చిత్తూరు జిల్లా నూతన రిజిస్ట్రార్ గా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా శుక్రవారం ఆయన జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో జిల్లా రిజిస్ట్రార్ గా బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు ముఖ్యమంత్రి సొంత జిల్లాలో విధులు నిర్వహించడం కత్తి మీద సాములాంటిదని అయితే ప్రభుత్వం తమ శాఖ ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు తాను కృషి చేస్తానని అన్నారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టి రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే భూముల కొనుగోలు అమ్మకదారులు లకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లపై పూర్తి అవగాహన కల్పించేందుకు కూడా చర్యలు గై కొంటానని అన్నారు. అలాగే ప్రభుత్వానికి ఆర్థిక వనరులను అందించే తమ శాఖ ద్వారా ప్రభుత్వానికి ఎలాంటి వనరుల నష్టం వాటిల్లకుండా పకడ్బందీగా రిజిస్ట్రేషన్ ల ద్వారా ఆదాయాన్ని సమకూర్చి ఇచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ గాని అవినీతికి తావు లేకుండా ప్రజలు హర్షించే విధంగా తమ విధులు ఉండే విధంగా చర్యలు చేపడతామన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద లైసెన్సులు పొందిన డాక్యుమెంట్ రైటర్లును మాత్రమే డాక్యుమెంట్లను రాసేందుకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. విచ్చలవిడిగా ఇష్టానుసారం ఇతర వ్యక్తులు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోకి వచ్చేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వడం కుదరదని అన్నారు. రిజిస్ట్రేషన్ విశాఖ ఐజి సలహాలు సూచనల మేరకు జిల్లాలో తన విధులు ఉంటాయని ఈ సందర్భంగా నూతన జిల్లా రిజిస్టర్ వెంకటరమణమూర్తి తెలిపారు.

## కుప్పం ప్రజల కోసం ప్రత్యామ్నాయంగా పక్కన ఉన్న రైల్వే స్టేషన్ల లో రైలు నిలపాలి

**- రైల్వే డిఆర్ఎంకు విజ్ఞప్తి**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అమృత్ భారత్‌లో భాగంగా కుప్పం రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా కుప్పం రైల్వే స్టేషన్లో ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 8 వరకు 19 రోజుల పాటు అన్ని అన్ని రైళ్ళను కుప్పంలో నిలుపుదలను రద్దు చేయనున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించిన నేపథ్యంలో దరిమిలా దక్షిణ పశ్చిమ రైల్వే డిఆర్ఎం డివిజనల్ రైల్వే మేనేజర్ అమిత్ కుమార్ సింహకు మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ డాక్టర్ వెంకటేష్, సాయి మాతా సేవ ట్రస్టు జగదీష్ బాబు ఇతర నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా కుప్పం రైల్వే స్టేషన్లో అన్ని రైలు నిలపకపోవడం వల్ల వేలాదిమంది కుప్పం స్థానికులు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని అందువల్ల దానికి ప్రత్యాయంగా అన్ని రైళ్లను గుడిపల్లి రైల్వే స్టేషన్ గాని మల్లానూరు రైల్వే స్టేషన్‌గాని నిలుపుదల చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించడం అయినదని వారు తెలిపారు. దీనిపై డిఆర్ఎం స్పందిస్తూ సాధ్యమైనంతవరకు కుప్పం రైల్వే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహకరిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సోమశేఖర్, శివ, వేణు, గిరి జలపతి తదితరులు పాల్గొన్నారు.

## వీక్షా ది స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** స్థానిక భైరగిపట్టేడ నందు శుక్రవారం వీక్ష స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు మన సంప్రదాయ దుస్తులు ధరించి మన హిందువులకు మొదటి పండగ అయినా సంక్రాంతి అని,ముగ్గులు వెయ్యడం, పతంగుల ఎగరవేయడం, మట్టి కుండలను తయారు చేయడం జరిగింది,పిల్లలు మన యొక్క సంస్కృతి సంప్రదాయాలను ఉట్టిపడే విధంగా తల్లిదండ్రులకు తోటి విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది.పూర్వం నుంచి కూడా మన భారతదేశం జనవరి మాసంలో వచ్చే మొదటి పండుగ సంక్రాంతి కోడిపందాలతోనూ, కొత్త కోడలు కొత్త అల్లుళ్లతోనూ ప్రతి ఇంటిలో రంగవల్లులు దిద్ది సంబరాలతో రైతులు పండించిన పంటలను తమ ఇళ్లకు చేర్చుకొని సంబరాలతో జరుపుకునే పండుగని పిల్లలకు వివరించడం జరిగిందనీ చైర్మన్ డాక్టర్ తాతి రెడ్డి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వీక్ష స్కూల్ డైరెక్టర్ ఆర్. కె విమల మాట్లాడుతూ పిల్లలు చదువులు పట్ల తల్లిదండ్రులలో సంతోషాలు నింపాలని, కొత్త సంవత్సరం మొదటి పండుగ సందర్భంగా ప్రతి పిల్లలు తమ ( విలేజ్)ఊర్లలో మన పెద్దలను, గౌరవించి మన పెద్దల యొక్క సంప్రదాయాలను తెలియజేసి వాళ్ళ ఆచరించే విధంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి ఆలయంలో అన్నదానం



**పెద్దపంజాణి మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండలం లోని బసవరాజు కండ్రిగ సమీపంలో వెలసిన శ్రీ అన్నపూర్ణాదేవి ఆలయం లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చలమంగళం గ్రామనివాసి కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో స్థిరపడిన వెంకటేష్ దంపతులు దాదాపు 100 సంవత్సరాల క్రితం నాటి అన్నపూర్ణాదేవి ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో, ఇటీవల ఆలయ పరిసరాల్లో మొక్కలు, ముళ్లపొదలు తొలగించే చర్యలు చేపట్టారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉదయం ఆలయంలో పూజలు నిర్వహించి, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ బాబు, భాస్కర్, శ్రీరాములు, మొగిలీశ్వర్ రెడ్డి, రామకృష్ణ,స్థానికులు పాల్గొన్నారు.

## పరమహంస యోగానంద విద్యాలయలో ముందుగానే సంక్రాంతి సంబరాలు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిధిలోని శ్రీశ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీ ఆజాద్ హుస్సేన్ పాల్గొని సంక్రాంతి 3 రోజులు పండుగ, ఈ మూడు రోజుల యొక్క ప్రాధాన్యత భోగి, సంక్రాంతి, కనుమ యొక్క గొప్పతనం గురించి విద్యార్థులకు తెలిపి, దక్షిణ భారతదేశంలోనే సంక్రాంతి పండుగకు గల ప్రాధాన్యతను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లివిద్యార్థులందరూ నూతన వస్త్రాలు ధరించి సంక్రాంతికి సంబంధించిన వస్తువులు తీసుకుని వచ్చి తరగతి గదిని చక్కగా అలంకరించుకొని సంక్రాం తిని ఎలా జరపాలో అలాలిబెడ్ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేశారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఈఓ సుజాత



రేణిగుంట, మేజర్ న్యూస్: సూర్య తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎలమండ్యం గ్రామపంచాయతీ కార్యదర్శి ఆదురు సుజాత. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక యాజమాన్యానికి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## వార్డు ఉద్యోగుల సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌తో చర్చించిన ఏపీఎన్జీజిఓ సంఘం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గాను పలమనేరు ఏ.పీఎన్జీజీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్‌ల ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమీషనర్ ను కలిసి చర్చించారు. ఈ సమావేశంలో పండుగ సెలవులలో సిబ్బందికి విధులు కేటాయించడం పైన, కార్యాలయ పని వేళలు పొడిగించిన అంశం పైన, సిబ్బందికి అవసరమైన సెలవుల మంజూరులో ఎదురవుతున్న ఇబ్బందులపైన ఉద్యోగ సంఘాల నాయకత్వం మున్సిపల్ కమీషనర్ ఎన్.వి.రమణా రెడ్డితో చర్చించడం జరిగింది. కమిషనర్ అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందించినట్లుగా మున్సిపల్ కార్యాలయం వెలుపల నిర్వహించిన విలేకరుల సమావేశం నందు సంఘ నాయకులు వెల్లడించారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా గ్రామ వార్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమణ, ఏపీ ఎన్జీజీఓ జాయింట్ సెక్రటరీ హైదర్, పలువురు వార్డు సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ట్రెక్ చిత్తూరు కార్యక్రమానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రెక్ చిత్తూరు కార్యక్రమానికి విచ్చేయాలని పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమరనాథ రెడ్డిని స్థానిక ఎఫ్.ఆర్.ఓ నారాయణ ఆహ్వానించారు. ఈనెల 12న పలమనేరు అటవీ పరిధిలోని మొగిలి వద్దనున్న దేవరకొండలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. కాబట్టి ఉదయం 6 గంటలకు కార్యక్రమానికి విచ్చేసి ప్రారంభించాలని ఆయన కోరారు. అనంతరం అటవీ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కుంకి ఏనుగుల ప్రాజెక్టు, గంగన్న శిరస్సు ప్రాజెక్టు తదితర అంశాలపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎఫ్ఎస్ఓలు సుకుమార్, సురేంద్ర, డిఆర్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఎఫ్‌బిఓలు, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తడలో సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

**తడ, మేజర్‌న్యూస్:** 2025 సంవత్సరం నేటి దినపత్రిక క్యాలెండర్, డైరీని తడ తహశీల్దార్ శరత్ బాబు మండల ప్రజా పరిషత్ అధికారి ఎన్ విజయకుమార్, తడ సర్పంచ్ కెలివి ఆర్ముగం, మండల అధ్యక్షుడు కె రఘురెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజల పక్షాన నిలబడి ఎప్పటికప్పుడు వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తూ పత్రికా పోటీ రంగంలో ముందుకు దూసుకుపోతూ నియోజకవర్గ ప్రజల వద్ద ప్రజాదారణ పొందుతూ దినదినాభివృద్ధి చెంది 18 సంవత్సరాలు పూర్తి చేసుకొని నేటికీ ప్రజల మన్నలను పొందుతున్న నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి పత్రికా విలేకరు లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతన క్యాలెండర్‌ను ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతిని ధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.









## పాడి పశువుల షెడ్ల ఘనంగా ప్రారంభం

రేణిగుంట, మేజర్‌న్యూస్: గోకులాల నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ శుక్రవారం రేణిగుంట మండలం ఎలమండ్యం గ్రామపంచాయతీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల షెడ్లకు 90 శ్యాతం రాయితీతో గరిష్ఠంగా రూ.2.30లక్షలు, గొర్రెలు/మేకల షెడ్లకు 70 శాతం రాయితీతో రూ.2.30లక్షలు, కోళ్ల షెడ్లకు 70 శాతం రాయితీతో రూ.లక్షా32వేల వరకు విలువైన యూనిట్లు మంజూరు చేస్తామని, రాయితీ పోగా, మిగతా విలువను లబ్ధిదారులు భరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో జ్యోతి, ఎల్లమగండం గ్రామపంచాయతీ కార్యదర్శి అదూరు సుజాత స్థానిక రైతులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం ఆలయంలో తిరుప్పావై, శుద్ధి తోమాల, ధనుర్మాస గంట, రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామికి లక్ష్మీ అమ్మవారికి అభిషేకం నిర్వహించిన అనంతరం ఉదయం నుంచి 11:30 గంటల వరకు సాయంత్రం ఐదు గంటల వరకు సర్వదర్శనం నిర్వహించారు సాయంత్రం 6 గంటల నుంచి 8:30 గంటల వరకు సర్వదర్శనం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం దర్శించిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అధికారులు అందజేశారు. శనివారం ఉదయం 3 గంటల నుంచి 3: 15 వరకు తిరుప్పావై ఉదయం నాలుగు గంటలను నుంచి 8 గంటల వరకు సర్వదర్శనం, ఉదయం 6 నుంచి 8 గంటల వరకు స్వామి వారు తిరుచి వాహనపై ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. బౌండ్ విదుల వెలసిన హనుమాన్ సమేత కోదండరాం స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకం ప్రత్యేక ద్వారాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్, సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






## పలమనేరు మున్సిపల్ వార్షిక బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పురపాలక సంఘ కార్యాలయము నందు జనవరి 10వ తేదీ శుక్రవారం 11 గంటలకు మున్సిపల్ చైర్ పర్సన్ జి.చాముండేశ్వరి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. 20 24 -25 సంవత్సరానికి రివైజ్డ్ బడ్జెట్ అంచనాలు 20 25-26 సంవత్సరమునకు బడ్జెట్ అంచనాలు ఆమోదం తెలుపుట గురించి. 20 24- 25 సంవత్సరపు సవరణ బడ్జెట్ అంచనాలు 20 25- 26 సంవత్సరపు వార్షిక బడ్జెట్ అంచనాలు ఆమోదంపై తయారు చేయబడిన విశదీకరణ నోటుతో కౌన్సిల్ వారు ఆమోదం తెలపడం జరిగింది. ఇందులో ప్రధానంగా త్రాగునీటికి, సిమెంట్ రోడ్లకు, కాలువల నిర్మాణం, నూతన బోర్లు, వంటి అభివృద్ధి పనులకు 123 030000 కౌన్సిల్ వారు ఆమోదం తెలిపారు. ఇందులో 36030000 మొత్తం పనులకు ఆమోదం తెలుపబడినది.

## వైకుంఠ ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు

**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో తిరుపతి తిరుమల అనుబంధంలో కొలువై ఉన్న శ్రీ కరియా మాణిక్య స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సంధ్భంగా వైకుంఠ ద్వార దర్శనం ఎర్పాటు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున వైకుంఠ ద్వార దర్శనం ప్రాప్తి కోసం పోటెత్తారు. అలాగే శ్రీ ప్రసన్న వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో కూడా ముక్కోటి ఏకాదశి కు వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున వైకుంఠ దర్శనం చేసుకున్నారు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## యూజీసీ విడుదల చేసిన మార్గదర్శలపై అధ్యాపకుల అభిప్రాయాలు



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి పర్యటనకు విచ్చేసిన అఖిల భారతీయ రాష్ట్రీయ షేక్షిక్ మహాసంఘ్ న్యూఢిల్లీ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంట లక్ష్మన్ను జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన అధ్యాపకులు. ఈ సందర్భంగా ఇటీవల యూజీసీ విడుదల చేసిన మార్గదర్శాలపై పలు అభిప్రాయాలు వ్యక్తపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టెక్నికల్ సెక్రటరీ ఎస్వియు అధ్యాపకుడు డాక్టర్. ఎన్. బాలసుబ్రమణ్యం, పాండిచ్చేరి యూనివర్సిటీ అధ్యాపకుడు డాక్టర్ చరణ్ , ఎన్ఎసయు నుంచి డాక్టర్. బుల్టిదాస్, డాక్టర్ బాలాజీ, డాక్టర్ చందులాల్, డాక్టర్. జేబీ. చక్రవర్తి పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్ సెర్చ్, టాటా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో తొట్టంబేడు మండలం రామచంద్రాపురంలో శుక్రవారం నోరు, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా స్థానికులకు ఉచితంగా బీపీ, షుగర్, స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. ఈ సమస్యలతో ఎవరైనా గ్రామీణ ప్రజలు బాధపడుతుంటే అలాంటి వారికి టాటా ట్రస్ట్ వారు తిరుపతి నగరంలోని అలిపిరి జూ పార్క్ కు దగ్గరలో ఉన్న "స్వీకార్ క్యాన్సర్ హాస్పిటల్‌లో అతి తక్కువ ఫీజుతో ప్రముఖ వైద్యులచే వైద్య సేవలు అందజేస్తున్నామన్నారు. ఈ అవకాశం ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ రెడ్డి కుమారి, డాక్టర్ సాయిపూజ, డాక్టర్ వెంకయ్య బాబు, డాక్టర్ విన్నిత, పీహెచ్ఎన్ సంపూర్ణమ్మ, సూపర్ వైజరు ధనమ్మ, ఏఎన్ఎం సుధ, ఎంఎల్ హెచ్ పీ భారతి, డీఈవో మహేంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## గోకులం షెడ్లను పారంభించిన చల్లా రామచంద్రారెడ్డి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా పాడి రైతుల కోసం ఉపాధి హామీ పథకం ద్వారా గోకులం షెడ్లను నిర్మించుకున్న పాడి రైతులకు 2,30.లక్షల రూపాయలు నిధులను కేటాయించారు. ఈ సందర్భంగా రొంపిచెర్ల మండలం గానుగచింత గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లను పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాడి రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల రమణ, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వరదరాజ స్వామికి ప్రత్యేక అభిషేకాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం శ్రీ ప్రసన్న వరదరాజ స్వామి ఆలయంలో ముక్కంటి ఏకాదశి సందర్భంగా శ్రీదేవి భూదేవి ప్రసన్న వరదరాజుల స్వామికి తెల్లవారుజామున విశేషంగా అభిషేకాలు నిర్వహించరు. అనంతరం స్వామిని చక్కగా తులసి దళాలతో సుందరంగా అలంకరించి ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశేషంగా భక్తజనం తరలివచ్చి భక్తులు గోవిందా గోవిందా నామ స్వరం పలుకుతూ వరదరాజ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. వరదరాజస్వామి గుడి ప్రాంతాన్ని సుందరంగా అలంకరించి. ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు. వేద పండితులు. అర్చకులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని అన్నా క్యాంటీన్‌ను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి తనిఖీ చేసి అక్కడే భోజనం చేశారు. అక్కడ భోజనం చేస్తున్న వారిని మీ అందరికీ నాణ్యమైన భోజనం ఐదు రూపా యలకే అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు.



## ఏపీఎన్జీవో సంఘం క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఏపీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ క్యాలెండర్ ను చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆవిష్కరించారు. శుక్రవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరం నందు ఏపీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.వి రాఘవులు ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ ను కలిశారు. ఇందులో భాగంగా ఏపీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ 2025 సంవత్సర క్యాలెండర్ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు రాఘవులు ఆ సంఘం నాయకులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు, నగర అధ్యక్షుడు మురుగేషన్, బాలసుబ్రమణ్యం, ప్రసాద్ మహేష్ రమేష్ సుభాన్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే థామస్ చొరవతో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆళ్లమడుగు పంచాయతీలో త్రీఫేస్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోయింది. దీంతో రైతులు ఇబ్బందులు కు గురి కావడంతో విషయాన్ని గ్రామస్తులు శుక్రవారం ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే రైతుల కష్టాలను గుర్తించిన ఎమ్మెల్యే పుత్తూరు, చిత్తూరు డివిజనల్ ఇంజనీర్లతో సంప్రదించి కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ స్థానంలో నూతనంగా ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేపించారు. దీంతో రైతులు ఎమ్మెల్యే థామస్ కు కృతజ్ఞతలు తెలియజేసినట్లు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు.



## మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘ కార్యాలయంలో ఆప్కాస్ సంస్థలో పనిచేస్తున్న 97 మంది కార్మికులకు రెగ్యులర్ 17 మంది కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. పురపాలక సంఘంలో పని చేస్తున్న 114 మంది కార్మికులకు మొత్తం 12 లక్షలు రూపాయలు ఖర్చు చేశారన్నారు. వీరందరికీ మున్సిపల్ కార్యాల యంలో మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి చేతుల మీదుగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, పిసిసి అధ్యక్షుడికి ఘన స్వాగతం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తిరుమలకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడ పేరు చిట్టిబాబు సాదర స్వాగతం పలికారు. శుక్రవారం శ్రీవారి దర్శనానంతరం వారికి తిరుపతిలోని ప్రముఖ ఆలయాలైన శ్రీ కపిలేశ్వర స్వామి వారి ఆలయం అలాగే తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనాలను దగ్గరుండి చేయించారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎస్సీ విభాగం మాజీ అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్ కూడా పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి పురపాలక సంఘం పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్ర శ్రీ అవార్డు పురస్కార గ్రహీత డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మళ్లీ తన దాతృత్వాన్ని చాటారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో విధులు నిర్వహించే పారిశుధ్య మహిళ కార్మికులు 70 మందికి నాణ్యమైన చీరలను పంపిణీ చేశారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు ముక్కోటి దేవతలు మహావిష్ణువుని దర్శించుకునే పవిత్రమైన రోజు 'కోటి'పుణ్యాలకు నెలవైన ముక్కోటి ఏకాదశి అని తెలిపారు. ఈ పర్వదినంనాడు పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలను పంపిణీ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. కరోనా మహమ్మారి విలయతాండవం చేసిన రోజు అందరం మన మన ఇళ్లకే పరిమితమయ్యామని గుర్తు చేశారు. కానీ పారిశుద్ధ్య విభాగంలో పనిచేసే ఈ వీర మహిళలు ఆ క్లిష్ట పరిస్థితుల్లో ఎక్కడా అపరిశుభ్రత లేకుండా నిత్యం పని చేశారని తెలిపారు. వీరి పనితీరుతో ఆ కరోనాకే వణుకు పుట్టిందన్నారు. అటువంటి మహిళా తల్లులుకు సేవ చేసుకునే భాగ్యం తనకు ఈ రకంగా కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం సానిటరీ ఇన్స్పెక్టర్లు బాలకృష్ణ, తిరుమలరావు, మేస్త్రీలు ఉదయ్, అనిల్, శ్రీకాంత్, 18 వ వార్డు సచివాలయ సిబ్బంది, పసుపులేటి పురుషోత్తం, మస్తాన్,తదితరులు పాల్గొన్నారు.



## గోకులం షెడ్లను ప్రారంభించిన టీడీపీ జనసేన నాయకులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మోదుగులపల్లి పంచాయతీ పూజగనపల్లి గ్రామంలో శుక్రవారం గోకులం షెడ్లను టిడిపి జనసేన నాయకులు ప్రారంభించారు వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పాడి రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా గోకులం షెడ్లను నిర్మించుకున్న పాడి రైతులకు 2,30,000 రూపాయల నిధులను ప్రభుత్వం కేటాయించిందని పూజగనిపల్లె నందు నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లను మండల అదికారులు తోపాటు టీడీపి, జనసేన అధ్యక్షులు మాధవ్ రెడ్డి,విరూపాక్ష ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లీలా మాధురి ఏఓ మహేష్ ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ శివకుమార్ పశుసంవర్ధక శాఖ ఏడి మనోహర్ టిడిపి సీనియర్ నాయకులు సి.విరెడ్డి, గంగాధర్, రాంబాబు, మహేంద్ర, సంజీవ, సోము, వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, రాంపల్లి కృష్ణ జనసేన నాయకులు జిల్లా కార్యదర్శి పగడాల రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నా రాయల్ ,జిల్లా ప్రోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్, పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్ మండల ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం బొట్టు శీను, హరి నాయక్, బాలాజీ నాయక్ పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముగిసిన టీటీడీ పాలకమండలి అత్యవసర సమావేశం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు అత్యవసర సమావేశం నిర్వహించారు. చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సభ్యులు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం అత్యవసర పాలకమండలి సమావేశం నిర్వహించాం. మృతుల కుటుంబాలకు ఒక్కొకరికి రూ.25లక్షలు, తీవ్రంగా గాయపడ్డ వారికి రూ.5లక్షలు, గాయపడ్డ వారికి రూ.2లక్షలు, మృతుల కుటుంబ సభ్యుల చదువులకు అయ్యే ఖర్చును టీటీడీ భరిస్తుంది. టీటీడీ స్వయంగా వెళ్లి నష్టపరిహారాన్ని అందిస్తుంది. జ్యూడిషల్ విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు. చనిపోయిన కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం కల్పిస్తాం. మృతులపట్ల పాలక మండలి తీవ్ర సంతాపం తెలిపింది. ఉద్దేశ పూర్వకంగా జరిగిన సంఘటన కాదు.ఏర్పాట్లు సరిగ్గా లేని ఒకటి రెండు చోట్ల ఘటన చోటు చేసుకుంది. ఈ ఏడాది 10రోజులు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తాం. రెండురోజుల నిర్వహణపై సలహామండలి సలహా మేరకు నిర్ణయం తీసుకుంటాం. దర్శనంకు వెళ్లాలంటేనే టోకెన్స్ కావాలని మాత్రమే చెప్పాం. తిరుమలకు భక్తులను అనుమతిస్తామని వెల్లడించాం. తప్పుజరిగింది. క్షమాపణ చెప్తే చనిపోయిన భక్తులు తిరిగిరారు కదా? (పవన్ మాటలకు ఇచ్చిన సమాధానం). జ్యూడీషియల్ ఎంక్వయిరీలో అన్ని వివరాలు భయటకి వస్తాయి. మరణించిన కుటుంబాలకు పాలక మండలి సభ్యులు ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈఓ శ్యామల రావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం ఆదేశాలను ఆచరణలో పెట్టిన టీటీడీ

**క్షతగాత్ర కుటుంబాలకు శ్రీవారి దర్శన భాగ్యం**

**ప్రత్యేకమైన దర్శన ఏర్పాట్లు చేసిన టీటీడీ**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తొక్కిసలాట ఘటనలో గాయపడ్డ క్షతగాత్రులకు వైకుంఠద్వార దర్శన భాగ్యం టీటీడీ కల్పించింది. గురువారం సాయంత్రం సీఎం చంద్రబాబు నిర్వహించిన మీడియా సమావేశంలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యంతో పాటు శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తామని ప్రకటన చేశారు. అందుకు అనుగుణంగా టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు అధికారులకు అదేశాల జారీ చేశారు. ప్రోటోకాల్ దర్శనం ముగిసిన వెంటనే 52 మందికి ప్రత్యేక దర్శన భాగ్యం కల్పించారు. మంచి వైద్యం అం దించి, వైకుంఠ ద్వార దర్శనం కల్పించిన సీఎం, డిప్యూటీ సీఎం, టీటీడీకి ధన్యవాదాలు తెలిపారు భక్తులు. దర్శనం అనంతరం కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రత్యేక వాహనాలలో వారి స్వగ్రామాలకు పంపారు.







# రోశనూరు నుండి ప్రజా పోరుబాట :జడ్పీటీసీ

**హై కోర్ట్ తీర్పుకు అభినందనలు.. మండలంలో విచ్చలవిడిగా గొలుసు దుఖణాలు**

**ఉచితం పేరుతో అక్రమ ఇసుక రవాణా**

**పెన్నేపల్లి స్టీల్ పరిశ్రమ మూసేయాలంటూ డిమాండ్.. జడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలో అధికారులు అరికట్టలేని మద్యం గొలుసు దుఖణాలు పై, కూటమి ప్రభుత్వం అమలు చేయలేని సూపర్ సిక్స్ పథకాలపై ప్రజా పోరుబాట ఉద్యమం మండలంలోని రోశనూరు పంచాయతీ నుండి జనవరి నెల 21 తేదీనుండి మొదలవుతుందని పెళ్లకూరు మండల జడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా అన్నారు. మండలంలోని చిల్లకూరు గ్రామంలో వైసీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మండలంలో విచ్చలవిడిగా మద్యం గొలుసు దుఖాణాలు ఎక్కువ అయ్యాయని వారు మండిపడ్డారు. అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, ఈ మేరకు హైకోర్టులో ఫిల్ దాఖలు చేశామన్నారు. విచారణ జరిపిన కోర్టు బెల్టు షాపులు మూసేయాలని తిరుపతి కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేయడం ఆనందాయకమన్నారు. మండలంలో 24 పంచాయతీలో 100కు పైగా మద్యం గొలుసు దుఖాణాలు ఉన్నాయాని 24 గంటలు మద్యం గ్రామాల్లో ఎరులై పారుతుంటే వీటివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారు. మద్యం అందు బాటులో ఉండడంతో ఆర్థికంగా, ఆరోగ్య పరంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అదేవిధంగా మండలంలో ఉచిత పేరుతో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుందని, నదిలో నుండి ఇసుకను తీసేయడం వల్ల భూగర్భ జలాలు దెబ్బతినే పరిస్థితి ఉందని, వీటి వల్ల రైతులు త్రాగు నీరు,సాగు నీరు లేక ప్రజలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు.



ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కోరారు. ఇటీవల మండలంలోని పెన్నేపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఎం.ఎస్ అగర్వాల్ కంపెనీ నందు అగ్ని ప్రమాదానికి గురై కొంతమంది చనిపోవడం,కొంతమంది గాయపడడం చాలా బాధకరమన్నారు. పంచాయతీ అనుమతులు లేకుండా కంపెనీని నడుపుతున్నారని, ఈ కంపెనీ వల్ల పెన్నేపల్లి గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎలాంటి పంచాయతీ అనుమతులు లేని ఆ స్టీల్ పరిశ్రమను మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. మరి కొద్ది రోజుల్లో వారానికి ఒక రోజు ఒక పంచాయతీ లెక్కన జరగబోయే ప్రజా పోరు బాట ఉద్యమానికి మహిళలందరు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుధారాణి, సి.ఎన్.పేట సర్పంచ్ పసల స్వప్న,నెలబల్లి సర్పంచ్ నెలబల్లి కమలమ్మ రోశనూరు ఎంపిటిసి టి.సుజాత, కలవకూరు ఎంపిటీసి కె.సునీత, పెన్నేపల్లి సర్పంచ్ కుదిరి లక్ష్మి తల్వాయిపాడు సర్పంచ్ కుమారి కల్పన,పునాబాక వైసీపీ మహిళా నాయకురాలు, కె.బాలజమ్మ, పి.శైలజ పాల్గొన్నారు.

# వైకుంఠ ద్వార ప్రవేశంతో శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు







**తిరుమల, మేజర్‌న్యూస్:** వైకుంఠ ద్వార దర్శన భాగ్యం కోసం దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తిరుమలకు క్యూకట్టారు. రాజకీయ, క్రీడా, ఆధ్యాత్మిక రంగాల్లో పేరున్న ప్రముఖులు వెంకటేశ్వర స్వామి వారిని ఉదయం 4.30 గంటల నుంచి దర్శించుకున్నారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు శ్రీవారి వైకుంఠ ద్వారా దర్శనానికి అనుమతించారు. శుక్రవారం వేకువజాము నుంచి భక్తులను దర్శనానికి టీటీడీ అధికారులు అనుమతించారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు వైకుంఠ ద్వారం గుండా శ్రీవారిని దర్శించుకుంటున్నారు. వైకుంఠ ద్వారా దర్శనం కోసం ప్రముఖులకు సుమారు 5 వేల టికెట్లను మంజూరు చేశారు. లఘు దర్శనంలో ప్రముఖులకు స్వామి వారి దర్శనం కల్పిస్తున్నారు. ఉదయం ప్రోటోకాల్ దర్శనంలో ఆధ్యాత్మిక గురువు బాబా రాందేవ్., హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయా, తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క., తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ, పట్నం మహేందర్ రెడ్డి, తెలంగాణ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలంగాణ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి, తెలంగాణ ఎమ్మెల్యే గడ్డం వినోద్, తెలంగాణ మాజీ మంత్రి మల్లా రెడ్డి,తెలంగాణ మాజీ మంత్రి కడియం శ్రీహరి, తెలంగాణ మాజీ మంత్రి సునీత లక్ష్మ రెడ్డి,సెంట్రల్ మినిస్టర్ రామ్మోహన్ నాయుడు,హెూం మినిస్టర్ అనిత, రాష్ట్రమంత్రి కొలుసు పార్థ సారథి, రాష్ట్రమంత్రి నిమ్మల రామానాయుదు, రాష్ట్ర మంత్రి సవిత, రాష్ట్ర మంత్రి సంధ్యారాణి, డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు, స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎంపీ సీఎం రమేష్, ఎంపీ డీకే అరుణ, ఎంపీ ఆర్.కృష్ణయ్య, బండ్ల గణేష్, సినీ నటుడు రాజేంద్రప్రసాద్, సినీ నటుడు సప్తగిరి, చాముండేశ్వరి నాథ్, బ్యాట్మెంటన్ పుల్లెల గోపీ చంద్, వైవి సుబ్బారెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్‌లు వేర్వేరుగా శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేద శీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.












జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు ( బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## పేదలకు నిత్యావసరాలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎఎఆర్ రోటరీ భవనంలో పేదలకు నిత్యాసరాలు పంపిణీ చేశారు. శుక్రవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో నిత్యావసరాలతోపాటు సంక్రాంతి సందర్భంగా నూతన వస్త్రాలు మరియు పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్స్ రోటేరియన్ యం.ద యాకర్ రెడ్డి, రోటేరియన్ మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో తినుబండారాలు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ప్రసంగిస్తూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి రోటేరియన్ జిజి నాయుడు, రొటేరియన్ నాగేంద్ర ప్రసాద్, రవీంద్ర రెడ్డి, రవికుమార్, బలరాం రెడ్డి మరియు లబ్దిదారులు పాల్గొన్నారు.



## కుప్పం పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు




**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు.స్కూలు ఆవరణమంతా రంగురంగుల ముగ్గులు, భోగిమంటలు, పాలపొంగులతో అందంగా అలంకరించారు. సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థినులు సందడి చేసారు. రంగవల్లులతో పండుగకు కొత్త శోభ తీసుకొచ్చారు.పలుచోట్ల మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నారు. సంక్రాంతి ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల సంప్రదాయ నృత్యాలు, గీతాలాపనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పల్లె వాతావరణంలో సంక్రాంతి పండుగ వేడుకను కళ్లకు కట్టినట్లు చూపించారు. విద్యార్థులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూరి గుడిసెల్లో నివాసం, గంగిరెద్దుల విన్యాసం, పిండి వంటలు, బొమ్మల కొలువులు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఛైర్ పర్సన్ శాంతా నాగరాజ్, హెడ్ మాస్టర్ వి.దమయంతి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## క్షతగాత్రులను పరామర్శించిన వడ్డెర నాయకులు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల మంజూరులో జరిగిన తొక్కిసలాటలో శుక్రవారం క్షతగాత్రులను వడ్డెర సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు రమణ, శ్రీను, సాంబ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో ఊటలు గ్రామము చెందిన మాధవరాజు, భాగ్యవతి, కార్తీక్ వనిత వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు.



## మట్టా అనిల్ కుమార్‌కి డాక్టరేట్ పురస్కారం

**పాకాల, మేజర్‌న్యూస్:** మండలంలోని దామలచెరువు పంచాయతీ పత్తిపాటివారిపల్లిలోని మహా ప్రస్థానా ట్రస్ట్ ద్వారా అందించిన ఉత్తమ సేవలను అమెరికా డెల్వర్ స్టేట్ లోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు గుర్తించి శుక్రవారం చెన్నైలోని రాజా అన్నామలై మంద్రంలో జరిగిన గౌరవడాక్టరేట్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ డాక్టర్. వెంకటేశన్ అనిల్ కుమార్ కి మెడల్ తో పాటు గౌరవడాక్టరేట్ పట్టాని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో దక్షిణభారత దేశంలోని వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన యన్.జి.ఓ. సభ్యులు, ఉన్నత అధికా రులు పాల్గొన్నారు, అనిల్ కుమార్‌కి అమెరికన్ యూని వర్సిటీ నుండి డాక్టరేట్ రావడం పై పలువురు హర్షం వ్యక్తం చేశారు.




# ఇంటి పట్టాలు కోసం ఫిబ్రవరి నుండి మహోద్యమం

**- ఎన్నికల హామీ మేరకు 3 సెంట్లు స్థలం, 5 లక్షల ఇంటి నిర్మాణానికి ఇవ్వాల్సిందే!**
**- స్థలాల కోసం భూ పోరాటానికైనా సిద్ధం**
**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ టీ. జనార్ధన్**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతాల్లో పేదలకు మూడు సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణానికి 5 లక్షల సహాయం అందివ్వకుంటే రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నుండి మహోద్యమం నిర్వహించ నున్నట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ టీ .జనార్ధన్ హెచ్చరించారు. సిపిఐ రాష్ట్రవ్యాప్త ఇంటి పట్టాల ఆందోళన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పుంగనూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద పట్టణ పేదలచే ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కూటమి నేతలు పేదలకు పక్కా ఇండ్ల నిర్మాణం చేస్తామని, ఉపాధి కల్పనకు పలు కార్యక్రమాలు చేపడతామని ఇచ్చిన హామీలు నేటికీ ఉపక్రమించడం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో చాలీచాలని విధంగా ఒక సెంటు స్థలంలో ఇల్లు నిర్మాణాన్ని చేపట్టడం వలన ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఫలితంగానే నేడు కూటమి ప్రభుత్వం అధికారం రావడానికి దోహద పడిందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎన్నో పథకాలు వాగ్దానాలు చేసినా వాటి అమలకు ఇప్పటివరకు పూనుకోకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించకుంటే సిపిఐ ఆధ్వర్యంలో తగువిధంగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు .పుంగనూరు పట్టణంలో 10 కాలనీలలో 3000 మందికి పైగా పేదలు ఇంటి స్థలంలేక బాడుగ ఇండ్లలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే పలు కాలనీలలో ఇంటింటి సర్వే చేసి 500 మంది లబ్ధిదారులను సిద్ధం చేశామని తెలిపారు. లబ్ధిదారులతో ఫిబ్రవరి నెలలో తాహశీల్దార్ కార్యాలయం వద్ద వంటావార్పు కార్యక్రమం చేపడతామని, అప్పటికీ ప్రభుత్వం దిగి రాకుంటే నేరుగా ప్రభుత్వ స్థలాల్లో జెండాలు పాతి భూ పోరాటానికి సైతం సిద్ధపడతామని హెచ్చరించారు . సిపిఐ పట్టణ కార్యదర్శి కె.రామ్మూర్తి మాట్లాడుతూ భగత్ సింగ్ కాలనీ, నక్కబండ బీడి వర్కర్స్ కాలనీలలో పేదలు ఇంటి పట్టాల కోసం పలుమార్లు అర్జీలు పెట్టుకున్నా అధికారుల్లో చలనం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు రత్నమ్మ, పరమేశ్వర్ ,కిషోర్ ,రాజమ్మ ,కవిత, శాంతమ్మ జరీనాబి తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం ఇంటి పట్టాల దరఖాస్తులను రెవెన్యూ కార్యాలయ డిటి నాగేశ్వర్‌కు అందజేశారు.

# డప్పు కళాకారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి

**- తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన డప్పు కళాకారులు, సిఐటియు నాయకులు**

**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని డప్పు కళాకారులు అందరూ సి ఐ టి యు కే లక్ష్మయ్య టి సుబ్రమణ్యం వారి ఆధ్వర్యంలో తమ వాయిద్యాలతో తడ మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట సుమారు డెబ్బై మంది కళాకారులు వారి యొక్క వాయిద్యాలతో వారి గోడు ప్రభుత్వానికి వినిపించే లాగా మారు మ్రోగించారు. అనంతరం తడ మండల తహసిల్దార్ శరత్ తో మాట్లాడుతూ మేము గత ఎంతో కాలము నుండి డప్పు ను నమ్ముకొని వాయిద్యమే మాజీవితం గా భావించి వాయిద్యం కు డప్పు కు కళ కు అంకితమై మా జీవితం ను కళకు అంకితం చేసి పొట్ట కూటికోసం కళాకారులుగా పనిచేస్తున్నామని ప్రతి కార్యక్రమంలోనూ మా వాయిద్యాలతో వారిని సంతృప్తి పరుస్తూ పనిచేసిన రోజు పొట్ట నింపుకొని పని లెని రోజు పస్తులుండి భార్య పిల్లలు కుటుంబంను బారంతో ఈడ్చుకుంటూ మా జీవనం గడుపుకుంటూ ఉన్నామే కానీ మాకు స్థిరమైనటు వంటి ఎలాంటి భూములు కానీ, కనీసం ఇంటి నివేశ స్థలాలు కానీ పక్కా ఇల్లు కానీ లేవని మా బాధను ఆలకించి ప్రభుత్వం వారు మాకు ఇళ్ల స్థలాలను మరియు సాగు చేసుకుని జీవనం గడిపేందుకు ఒక్కొక్కరికి రెండు ఎకరాల సాగు భూమిని ఇవ్వాలంటూ మెమోరండం సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో తడ తహసిల్దార్ అయిన చరణ్ మాట్లాడుతూ మీరు ఇచ్చినటువంటి దరఖాస్తులను పరిశీలించి వాస్తవంగా ఇళ్ల స్థలాలు లేని వారికి ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా పొలం లేని వారికి కూడా పై అధికారులతో సంప్రదించి వారికి నివేదిక పంపడం జరుగుతుందని వారు తెలియజేశారు కార్యక్రమంలో దూడల రఘు' గజేంద్ర' చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమల, శ్రీకాళహస్తి దర్శనార్థం విచ్చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు విచ్చేశారు. తిరుపతి విమానాశ్రయంలో తిరుపతి జిల్లా డీసీసీ బాలగురువం బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దుశాలువా. పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ కోఆర్డినేటర్ దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులు గౌడ పేరు చిట్టిబాబు, శివ శంకర్, కలింద్ర, రత్నం, కరీముల్లా, ఆంటోనీ, నవీన్, చందు, దేవా, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.





## నేడు సూళ్లూరుపేటలో విద్యుత్ అంతరాయం

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** పట్టణంలో రైల్వే స్టేషన్‌కి పడమర వైపు చంగాలమ్మ గుడి, సూళ్లూరు, గాండ్ల వీధి, బజారు, పరమేశ్వర్ నగర్, సాయి నగర్ వరకు శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల నిమిత్తం విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారి ఆర్ శేఖర్ తెలిపారు కావున ప్రజలు ముందుగా తగిన జాగ్రత్తలు తీసుకొని విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించవలసిందిగా కోరారు.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా

**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రోజా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచుల సంఘ అధ్యక్షులు విశ్వనాథరెడ్డి, జడ్పిటిసి, సర్పంచులు ఎంపీటీసీలు అందరూ కలిసి సమావేశాన్ని బాయ్ కట్ చేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక గత మూడు సమావేశాలు నిర్వహించడం జరిగింది. గతంలో ప్రతిపాదించిన అంశాలు ఏవి కూడా ఆచరణకు నోచుకోకపోవడంతో ఈ సమావేశం ఎందుకని వారు కార్యాలయంలో క్రింద కూర్చుని జడ్పిటిసి మల్లికా, ఎంపీపీ రోజా నిరసన తెలియజేశారు. అనంతరం సమావేశం విరమించుకొని సర్పంచుల సంఘం అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, ఎంపీపీ రోజా విలేకరులతో మాట్లాడుతూ.... ప్రజల త్రాగునీటి సౌకర్యం కోసం సిమెంట్ రోడ్లు కోసం అయితేనేమి జిల్లా పరిషత్ నిధులు ద్వారా 32 లక్షలు మంజూరు అయిందని దానిని కూడా పట్టించుకోవడంలేదని తెలిపారు. ఎంపీడీవోను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు రాజారెడ్డి, వైస్ ఎంపీపీ గజేంద్ర, జయశ్రీ, మాజీ ఆసుపత్రి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, గోవిందప్ప, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

